సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370
# మన మాట
TELANAGANA సంపుటి 7 సంచిక 217
ప్రతి పదం ప్రజల పక్షం

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

ఆదివారం | 22 ఫిబ్రవరి | 2026 | పేజీలు : 12
HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



# అనుక్షణం జనంతో మమేకం....
# అణువణువూ ప్రగతి మంత్రం



**ప్రజా జీవితంలో ఉండడం అంటే ప్రజల హృదయాల్లో ఉండి పోవడమే. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడమే.**

మిన్ను విరిగి మీద పడ్డా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడమే. ఈ మూడు సూత్రాలనే తన రాజకీయ అజెండాగా మలుచుకున్న నాయకుడు కొలన్ శ్రీనివాస రెడ్డి. కాంగ్రెస్ పార్టీని కేరాఫ్ అడ్రస్ చేసుకుని ప్రజాసమస్యల పరిష్కారాన్ని నిత్య వ్యాపకంగా చేసుకున్న శ్రీనివాస రెడ్డి భిన్నమైన రాజకీయ వేత్తగా పేరు తెచ్చుకున్నారు. కుత్బుల్లా పూర్ నియోజక వర్గం పరిధిలో నిత్యం చురుగ్గా తిరుగుతూ జనంతో మమేకం అవుతూ ఉంటారు శ్రీనివాస రెడ్డి. తెల్లారయ్యిందంటే చాలు జనస్మరణే. ఉదయాన్నే చీకటితో వాకింగ్ వెళ్లినా..అక్కడ వాకర్ల సమస్యలు అడిగి తెలుసుకుంటారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అధికారులకు చెప్పి ఆ సమస్యలు పరిష్కరిస్తారు. అవి పరిష్కారం అయ్యాయో లేదో స్వయంగా ఆరా తీస్తారు. అంత వరకు ఆయన విశ్రమించరు. ఆయన చేసిన చాలా పనులు ఇలా జనంతో కలిసినపుడు వారు చేసుకున్న విజ్ఞప్తులకు అనుగుణంగా చేసినవే.

## అడగడం ఆలస్యం.. శరవేగంగా సమస్యల పరిష్కారం

మియాపూర్ నుండి నిజాంపేట లింక్ రోడ్డు ఫేస్ టూ లో రోడ్డు ఆక్రమణలకు గురయ్యింది. దీని వల్ల 11,12,13,14 డివిజన్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలియ డంతోనే శ్రీనివాస రెడ్డి ఈ ఇష్యూ ని సీరియస్ గా తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా నెలకొల్పిన హైడ్రా దృష్టికి ఈ సమస్యను పంపారు. వెంటనే పరిష్కారం కావాలని ఆదేశించారు. వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా ఆక్రమాణ దారులకు చుక్కలు చూపించి ఆక్రమణలు తొలగించింది. అక్కడే అద్భుతమైన



## అభివృద్ధే అజెండా..ప్రజాసంక్షేమమే అసలు జెండా



రోడ్డును నిర్మించారు. శరవేగంగా తమ సమస్య పరిష్కారం కావడంతో ఆశ్చర్యపోవడం కాలనీ వాసుల వంతయ్యింది. బాలాజీ నగర్, శ్రీనివాస హౌసింగ్ సొసైటీ, కొలన్ తులసీరెడ్డి కాలనీ, తిరుమల నగర్ ,వినాయక నగర్, గాయత్రి గార్డెన్స్, బాలాజీ హిల్స్ కాలనీ వాసుల ఆనందానికి అవధులు లేవు. తమ విజ్ఞప్తిని విని ఇంత తొందరగా పరిష్కరించిన శ్రీనివాస రెడ్డిని ఈ కాలనీ వాసులంతా కలిసి సత్కరించారు. అయితే తాను ఉన్నదే ప్రజల సమస్యలు పరిష్కరించడానికన్న శ్రీనివాస రెడ్డి కొండంత సమస్య అయినా సరే ప్రజలంతా తన వెన్నంటే ఉంటే క్షణాల్లో వాటిని పరిష్కరిస్తానని అన్నారు.అదే విధంగా ప్రజల వినతి మేరకు ఫేజ్ వన లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ప్రారంభించిన శ్రీనివాస రెడ్డి ఆరోగ్య కేంద్రానికి అవసరమైన పరికరాలు, సౌకర్యాలను కల్పించాల్సిందిగా అధికారులను ఆదేశించి అవి అమలయ్యేలా చూశారు. కుత్బుల్లా పూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు శ్రీనివాసరెడ్డి.





# ఏళ్ల తరబడి అధికారుల వెంటపడ్డా కాని పని..

# శ్రీనివాసరెడ్డికి ఒక్కసారి చెబితేనే అయిపోయింది



నిజాంపేట మెయిర్ రోడ్డు లో ప్రజల అవసరార్ధం మంజీరా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయించారు. దీంతో ఈ ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారం అయ్యింది. అదే విధంగా నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ సెట్విన్ కాలనీ, 14వ డివిజన్ వెంకటరాయ నగర్ లలో డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతోంటే అక్కడ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయించారు. గతంలో తాము ఎన్ని సార్లు చెప్పుకున్నా అధికారులు పట్టించుకోలేదని శ్రీనివాస రెడ్డికి ఒక్కసారి చెబితేనే ఆగమేఘాల మీద తమ పని పూర్తయ్యిందని కాలనీ వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. అదే విధంగా సాయినాధ్ నగర్ కాలనీ శివాలయం సమీపంలో టాయిలెట్స్ కావాలని స్థానికులు చేసిన విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని అధికారులతో మాట్లాడి వాటిని నిర్మించారు. నిజాంపేట 33వ డివిజన్ లోని రాజీవ్ గృహకల్ప మదర్ థెరిస్సా లో కొలన్ హనుమంత రెడ్డిని ఆశ్రయించి స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ తో సిసి రోడ్లను





మంజూరు చేయించారు

శ్రీనివాస రెడ్డి నిజాం పేట కార్పొరేషన్ పరిధిలో అద్భుతమైన రహదారులు..వీధి దీపాలు..రక్షిత మంచినీటి పైప్ లైన్లు.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ల ఏర్పాటుకు ఎంతో కృషి చేశారు శ్రీనివాస రెడ్డి. ఇక పేదలకు అవసరమయ్యే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరులో శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అర్హులను ఎలాంటి ఇబ్బందీ పెట్టకుండా వారికి దక్కాల్సిన లబ్ధిని చేకూర్చాలని అధికారులను ఆదేశిస్తూ ఉంటారు. అర్హత ఉండీ కూడా ఫలానా ప్రభుత్వ సంక్షేమం అందలేదని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయడానికి వీల్లేదంటా రు శ్రీనివాస రెడ్డి.

## ప్రజాసేవకు సమాంతరంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నరులతో పాటు నారాయణునీ సేవించాలంటోన్న కొలాను

కులం లేదు. మతంలేదు. మతాలను మించింది మానవత్వం. ప్రతీ మతాన్నీ సాదరంగా ఆదరించాలంటూరు కొలన్ శ్రీనివాస రెడ్డి. పరమ దైవ భక్తుడైన శ్రీనివాస రెడ్డి నిజాంపేటలోని పురాతన సీతారామ చంద్ర స్వామి వారి ఆలయానికి ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. ఏ పండగ వచ్చినా ఆలయంలో ప్రత్యేక పూజలు. ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బోనాలు పండగ వస్తే నిజాంపేటలో వేంచేసి ఉన్న దుర్గా దేవి అమ్మవారి ఆలయానికి భక్తితో బోనం ఎత్తి వెళ్లారు శ్రీనివాసరెడ్డి దంపతులు. ఇతర మతాల ప్రార్ధనా మందిరాలకూ ప్రభుత్వ పరంగా చేయాల్సిన పనులను చేయిస్తున్నారు శ్రీనివాస రెడ్డి. అందరూ సంతోషంగా ఉండాలంటూరాయన. జనం సంతోషంగా ఉంటేనే రాష్ట్రం కళ కళ లాడుతుందని నమ్మే శ్రీనివాస రెడ్డి తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవకే అంకితమవుతానని అంటున్నారు.







అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405